కవర్ స్టోరీ



# రమణీయం... రామ మార్గం

అనారోగ్యమో, ఆర్థిక సంక్షోభమో... ఒకరి జీవితంలో తీవ్రమైన కష్టం వచ్చింది. అంతే! ఈ గండం గడిస్తే చాలు ఎలాంటి పొరపాట్లూ చేయకుండా జీవిస్తాను, జీవితం పట్ల కృతజ్ఞతగా ఉంటాను, మరింత వినయంగా ప్రవర్తిస్తాను, నా బలహీనతలను జయించి, బలాలను పెంచుకుని జీవితానికి ఓ విలువ తెచ్చుకుంటాను... ఇలా రకరకాల వాగ్దానాలతో ఇకపై తన బతుకును మెరుగుపర్చుకోవాలని నిశ్చయించుకుంటాడు. కానీ, రోజులు గడిచేకొద్దీ, కష్టాన్ని దాటే కొద్దీ... తన మాటలు తనే మర్చిపోతాడు. మళ్లీ అవే లోపాలు, డాంబికాలు, పొరపాట్లు! ఎందుకంటే తను మామూలు మనిషి కనుక. కష్టం వచ్చినప్పుడు కుంగిపోతూ, అది దాటి సుఖంలో పడగానే పొంగిపోతూ సంసారసాగరంలో మునకలు వేసే ఇంద్రియజీవి కనుక. వీటికి అతీతంగా అనుక్షణం విచక్షణతో మెలిగినవారే మనీషిగా మిగులుతారు. అలా ఎలా ఉండాలి అన్న ప్రశ్నకు జవాబుగా నిలుస్తాడు రాముడు. ఆ మర్యాదాపురుషోత్తముడిని తలుచుకోవడానికి రామనవమిని మించిన సందర్భం ఏముంటుంది?

... కె.సహస్ర